

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assessments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035

Mob : 9393929595



# క్రైమ్ THE మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

బుధవారం 07-05-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


- ముగ్గురు పిల్లల తల్లితో సహజీవనం
- ముగ్గురు పిల్లలను వదిలి తల్లీ ప్రియుడి చెంతకి
- అమీన్పూర్ ముగ్గురు పిల్లల హత్య కేసును అనుకరించేలా తల్లి వ్యవహారం
- గతంలో పిల్లలను చంపడానికి స్కెచ్, కారులో గ్లాసులు ఎక్కించి స్ప్రే కొట్టి హత్యకు యత్నం
- కూతురు వ్యవహారంపై ప్రశ్నించేందుకు వెళ్లిన తండ్రిని కట్టేసి చితకబాదిన అర్జున్
- ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితుడు



హరీష్ రావు
లెఫ్ట్ సైడ్ అర్జున్

# బిఆర్ఎస్ నేత మీసాల అర్జున్ రాసలీలలు

హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మే 06: ముగ్గురు పిల్లలను ఇంట్లో వదిలి తన ప్రియుడైన బిఆర్ఎస్ నేత మీసాల అర్జున్ తో సహజీవనం చెయ్యడానికి బయలు దేరింది ఒక కీచక తల్లి. గతంలో పిల్లలను చంపడానికి స్కెచ్, కారులో గ్లాసులు ఎక్కించి స్ప్రే కొట్టి హత్యకు యత్నం. అమీన్పూర్ ముగ్గురు పిల్లల హత్య చేసిన తల్లిని అనుకరించేలా ఉంది ఈ సంఘటన తీరు చూస్తుంటే. తల్లి అనే పదానికి కళంకం చేస్తున్న ఇలాంటి మహిళలకు ఎవరు బుద్ధి చెపుతారు. పసిపిల్లలను చంపేసి పడక సుఖం కొరకు ఎన్నో దారుణాలకు పాల్పడుతున్నారు కొంత మంది కీచక తల్లుల. బంగారు భవిష్యత్తు ఉన్న పిల్లలను మొగ్గలోనే తుంచేస్తున్నారు. పిల్లలను వదిలేసి భర్తను కాదని మరో యువకుడితో సహజీవనం చేస్తుందని తెలుసుకున్న తండ్రి ఆమెను ప్రశ్నించేందుకు వారు ఉన్న ఫామ్ హౌస్ కి వెళ్ళాడు. అది గమనించిన బిఆరెస్ నేత అర్జున్ అతని అనుచరులు ఆ మహిళా తండ్రిని తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కర్రలతో, రాడ్ల తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు.

మిగతా 2లో



# రహదారి మూసి ప్రహారీ ఏర్పాటు చేసిన గోడను కూల్చివేసిన హైడ్రా అధికారులు

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఇందిరాగాంధీ సోసైటీలో రోడ్డు ఆక్రమించి చేపట్టిన భారీ ప్రహారీ గోడను హైడ్రా అధికారులు మంగళవారం కూల్చివేశారు. సోసైటీకి వెళ్లేందుకు ఉన్న ఏకైక దారిని మూసి వేసి అక్రమంగా ప్రహారీని నిర్మించడంతో హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో మంగళవారం హైడ్రా అధికారులు భారీ పోలీసు బందోబస్తు మధ్య గోడను కూల్చివేసి ప్రజలకు రహదారిని అధికారులు అందుబాటులోకి తెచ్చారు. అధికారులు గోడను కూల్చే సమయంలో ఇది మా స్థలం అంటూ కొందరూ హైడ్రా అధికారులను అడుకునే ప్రయత్నం చేశారు. దీంతో వాగ్వాదం చోటు చేసుకుంది. సంఘటన స్థలంలోనే ఉన్న పోలీసులు వారిని పక్కకు జరిపించి కూల్చివేతను కొనసాగించారు. దీంతో ఇందిరాగాంధీ సోసైటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ స్వీట్లు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి.
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం
- రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ

2లో

# నాగర్ కర్నూల్ జిల్లాలో 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్

- పదర కేజీబీవీలో ఇంటర్ అకౌంటింగ్ విద్యా తరగతులు
- నూతనంగా కేజీబీవీల్లోను ఆర్టిఫీషియల్ ఇంటలిజేన్స్
- జిల్లాలో 20 కేజీబీవీల్లో ఇంటర్ వరకు తరగతులు
- నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం లభ్యం

మిగతా 2లో

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లాలో మరో 9 కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను ఇంటర్మీడియట్ వరకు అప్ గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నాగర్ కర్నూల్ జిల్లాలో గతేడాది వరకు





## బాప్టిస్ట్ చర్చిలో వేసవి బైబిల్ తరగతులను ప్రారంభించిన కోదాడ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ యునైటెడ్ యేసయ్య

**కోదాడ మే 06 క్రైమ్ మిర్రర్ :** కోదాడ : స్థానిక నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆరు రోజుల వేసవి బైబిల్ తరగతులను యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి తరుగతులను పిల్లలకు వేసవి విడుపుగాను, ఆధ్యాత్మిక విషయాల్లో బోధిస్తూ ఆటలు పాటలతో ఉల్లాసంగా గడపటానికి ఎంతో దోహదపడతాయని పిల్లలు శారరకంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తాయి అని ఆయన అన్నారు. వారు ప్రత్యేకమైన ప్రార్థన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రత్యేక తరగతులకు ప్రత్యేకంగా టీచర్లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ క్రిస్టియన్ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య. మాజీ చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు ఏనోసు రమ్యశ్రీ పావని సరిత ప్రజ్వలిత మల్లిక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక తరగతులకు శ్యాంబాబు కోటయ్య జగ్గు నాయక్ సుధా స్టీఫెన్ శిభాషాలని విద్యార్థులకు, వారికి కావలసిన భోజనాది కార్యాలను ఏర్పాటు పిల్లలను ప్రోత్సహించారు

## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

**హైదరాబాద్, క్రైమ్ మిర్రర్):** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రెటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్లు మంత్రి కొండా సురేఖ తెలిపారు.

## కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్, చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన : ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నకిరేకల్, కేతేపల్లి,కట్టంగూర్, నార్కెట్‌పల్లి, చిట్యాల మండలాలకు సంబంధించిన 300 లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ, షాది ముబారక్ చెక్కులను,543 సీఎంఆర్ఎఫ్ చెక్కులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం లబ్ధిదారులకు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కల్యాణ లక్ష్మీ దరఖాస్తు పెట్టుకోవాలంటే నాయకుల చుట్టూ తిరగాల్సి ఉండేదని నేటి ప్రజా పాలన లో ఆ అవసరం లేకుండా నేరుగా ఎమ్మార్వో ఆఫీస్ లో దరఖాస్తు పెట్టుకుంటే సరిపోతుందన్నారు.గత ప్రభుత్వం గడిచిన 10 సంవత్సరాల్లో 8 లక్షల కోట్ల అప్పులు చేసిందని విమర్శించారు.ప్రజలకు మనం సేవకుడిగా ఉండాలనేదే సీఎం రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. నియెజకవర్గంకి 3500 మంజూరు కావడం జరిగింది, అర్హత కలిగిన వారికే ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. నకిరేకల్ లో 100 పడకల ఆసుపత్రిని నిర్మాణ పనులను త్వరలో పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, నకిరేకల్ మార్కెట్ చైర్మన్ గుత్తా మంజుల మాధవ్



రెడ్డి,చిట్యాల మార్కెట్ చైర్మన్ నర్రా వినోద మోహన్ రెడ్డి, చిట్యాల ఎమ్మార్వో జి కృష్ణనాయక్, చిట్యాల మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకన్న,వెలిమినేడు పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, చిట్యాల పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య,నాయకులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత మీసాల అర్జున్ రాసలీలలు



(మొదటి పేజీ తరువాయి)

ఈ సంఘటన సంగారెడ్డి జిల్లా, హత్నూర పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామ శివారులో మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల, గ్రామస్తుల కథనం ప్రకారం హత్నూర మండలం నాగారం గ్రామానికి చెందిన మీసాల మొగులయ్యకు ఇద్దరు కూతుళ్లు కాగా పెద్ద కూతురు లతను ఫతేనగర్ కు చెందిన శ్యాంసుందర్ కి ఇచ్చి 15 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. లతకు ముగ్గురు సంతానం. అయితే గత 15 రోజుల నుంచి తన భార్య లత కనిపించక పోవడంతో ఆమె భర్త శ్యాంసుందర్ సనత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా అక్కడ మిస్సింగ్ కేసు నమోదు చేశారు. భర్త తొ పాటు లత తండ్రి తమ కూతురు ఆచూకీ కోసం బంధువుల వద్ద, ఇతరుల వద్ద ఆరా తీయగా నాగారం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నేత మీసాల అర్జున్ గ్రామ శివారులో నిర్మించుకున్న ఫామ్ హౌస్ లో ఉన్నట్టు తెలిసింది. ఈ నెల 3 వ తేదీన సాయంత్రం లత తండ్రి ఫామ్ హౌస్ కి వెళ్లి కూతురుతో మాట్లాడుతూ కొంత అసహనానికి గురయ్యాడు. అక్కడే ఉన్న అర్జున్ మరి కొందరు మొగులయ్య ను తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా దాడి చేసి పిరుదులు వాచి పోయేలా, కమిలి పోయేలా గాయపరిచారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని బాధితుడు మొదలయ్యను పోలీస్ వారి వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. మొగులయ్య ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు.

**దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు:**

నాగారం గ్రామానికి చెందిన మీసాల మొగులయ్య పై ఈనెల మూడున దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుభాష్ తెలిపారు. దర్యాప్తు అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

## నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలి

**రాజేంద్రనగర్ నియోజకవర్గ బిజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి**

**గండిపేట్(క్రైం మిర్రర్):** నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ పార్టీ ఇన్‌చార్జ్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్%-%1 అధ్య క్షులుగా గోదా పాండుయాదవ్ ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో అందరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అందరిని సమానంగా చూస్తు వారికి పదవులు అప్పగిస్తు ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గోదా పాండుయాదవ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతతో పార్టీకి పని చేస్తూ ప్రజలకు అండగా ఉంటానన్నారు. క్రమశిక్షణతో పని చేసి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దు



తానన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అడికే జనార్ధన్, రావుల భాస్కర్, సంతుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, బబ్లు, బొమ్మరాజు నర్సింహ్మా, వి.లక్ష్మీ, మధుసూధన్‌రెడ్డి, గోపాల్‌నాయక్, ప్రభుదాస్, రమేష్, మహ్మద్ , కురుమూర్తి, శంకర్‌రెడ్డి, రామారావు, సుభాష్, శివ, సంజయ్, సదానంద్, లోకేష్, విశాల్, రమేష్, ఉమాకాంత్, సతీష్, శంకర్, మల్లికార్జున్, నర్సింగ్, యాదగిరి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ రక్షణ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్ ను జయప్రదం చేయండి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ



**బీబీనగర్, మే 06(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ కోసం, నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె , గ్రామీణ బంద్ కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులు, రైతులు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బీబీనగర్ మండల కేంద్రంలోని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశము దగ్గరికి వెళ్లి కూలీల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం పారిశ్రామిక రంగంలో, వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు, విధానాలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి జాతీయ గ్రామీణ ఉపాధి హామీని ఎత్తివేయాలని కుట్రలను చేస్తూ అనేక కొత్త కొత్త జీవోలను తెస్తూ కార్మికుల బతుకులతో చెలగాటం ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రతి బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు తగ్గించడం ఎట్లా కరెక్ట్ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 1.10 కోట్ల మంది పైగా ఉపాధి హామీ కూలీలు ఉంటే అందులో 54.85 లక్షల మంది ఉపాధి హామీలో పని చేస్తున్నారని వారికి ఈ సంవత్సరము 12 కోట్ల పని దినాలు అవసరం ఉంటే కేంద్ర ప్రభుత్వము కేవలము 6.5 కోట్ల పని దినాలను మాత్రమే అనుమతించిందని అన్నారు. పెద్ద ఎత్తున కూలీల సంఖ్య పెరిగి పని దినాల డిమాండ్ పెరిగిన పరిస్థితులలో పని దినాలు పెంచేది పోయి ఎట్లా తగ్గిస్తారని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం ఉపాధి హామీకి 2.5 లక్షల కోట్ల నిధులు కేటాయించాలని, సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, రోజుకు కనీస వేతనం రూ. 600 ఇవ్వాలని, ఆధారిత చెల్లింపును నిలిపివేయాలని, పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని, ప్రమాద బీమా సౌకర్యము 10 లక్షలు ఇవ్వాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్ తో నిర్వహిస్తున్న గ్రామీణ బంద్, సమ్మెను పెద్ద ఎత్తున అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, మండల నాయకులు బందారి శ్రీరాములు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కమ్మరి సునిత , కార్మికులు కొలిచెలిమే గణేష్,ఉడుత నరసింహ ,పేరబోయినబాల మల్లేష్, కుశంగలరాములు, కుమ్మరి పరుశురాం, దేవరుప్పల జాంగిర్, వర్కాల కమలమ్మ, పొట్ట రేణుక, యాదమ్మ, పి. పద్మ, కే. భాలమని, రాపోల్ సక్కుబాయి, రాంపల్లి భాగ్య, గడ్డం లలిత, బంగారి ఈదమ్మ, కుశంగల కళ, ఉడుత దుర్గ,కే. పద్మ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం లేదు

- కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి



**మద్దూర్ , మే 6:** అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని కొత్తపల్లి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా ఇల్లు ఉన్న వారికి మాత్రమే ఇవ్వడం ఇంతవరకు సమంజసమని ఈ సందర్భంగా ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రము ఎంతో గొప్పగా చెప్పుకోవడం మేము ఆర్ గారంటీలను అమలు చేస్తున్నాం అంటున్నారు కానీ ఆచరణలో మాత్రం శూన్యం అని ఆయన ఎద్దేవా చేశారు. కొత్తపల్లి మండలంలో ఎంత మంది నిరుపేదలకు ఇల్లు ఇచ్చారు మీరే చూపించండి అని ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అంటూ మాట్లాడడం అది సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఇలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు. కొడంగల్ ఎమ్మెల్యే రాష్ట్ర ముఖ్యమంత్రి కొడంగల్ కు ఎంతో అభివృద్ధి చేస్తారని అందరూ ఎదురుచూస్తున్నారు కానీ ఆయన ఏమి చేసే పరిస్థితుల్లో లేరని తెలుస్తుంది. కొడంగల్ని అభివృద్ధి చేస్తే ప్రతి ఒక్కరు సంతోషపడతారు ఇప్పటికే రెండు సంవత్సరాలు కావస్తుంది ముఖ్యమంత్రి అయ్యి ఎటువంటి అభివృద్ధి కాలేదు. కొత్తపల్లి మండలంలో ప్రతిరోజు దర్జాగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు. అధికారులు చూసి చూడనట్లుగా ఉంటున్నారు తప్పితే ఏమి చేయటం లేదని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి , గోకుల్ నగర్ సుల్తాన్ , కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ రాజు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహానుభావుడి మహాభినిష్క్రమణం

- ఊరంతా.. కన్నీటి పర్యంతం!
- ఎనలేని సేవలతో సజీవస్మృతులు



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జయశంకర్ జిల్లా మహాదేవ్ పూర్ మండలం సూరారం గ్రామానికి చెందిన గ్రామ వాస్తవ్యులు మురికి సమ్మయ్య (94) గత ఐదు రోజులుగా అనారోగ్యంతో హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. గ్రామ అభివృద్ధిలో ఎనలేని సేవలు చేసిన సమ్మయ్య మృతితో స్వగ్రామంలో తీవ్ర విషాదఛాయలు నెలకొన్నాయి. వారి పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని, సద్గతి సదరోక్షం లభించాలని వారి కుటుంబ సభ్యులకు భగవంతుడుమనోధైర్యం ప్రశాందించాలని సూరారం గ్రామస్తులు ప్రార్థిస్తున్నారు.

# సన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు



**గుండాల క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** ఐకెపి,పిఏసియస్ నిర్వాహకులు కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న సన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గుండాల మండల తహశీల్దార్ నీలిమకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని సూనెగూడెం ఐకెపి సెంటర్ లో 80బస్తాల సన్న ధాన్యం పోసి ఆరబెట్టి 15రోజులు దాటినా గన్నీబ్యాగులు ఇచ్చి తూకం వేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు వరి ధాన్యానికి ?500 బోనస్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల తర్వాత సన్న ధాన్యానికి మాత్రమే ఇస్తామని,ఇప్పుడు వానాకాలం మాత్రమే ఇస్తామని యాసంగి సన్నధాన్యం కొనుగోలు చేయమని చెప్పడం రైతులను మోసగించడమేనని విమర్శించారు. మండలంలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో సన్న ధాన్యం కొనుగోలు చేసేలా అనుమతులు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధాన్యానికి సరిపడా గన్ని బ్యాగులు,లారీలను వెంటనే సప్లై చేయాలని,రైస్ మిల్లుల వద్ద లోడుతో ఉన్న లారీలను వెంటనే దిగుమతి చేసుకోవాలని డిమాండ్ చేశారు.

# విజ్ఞాన్ స్కూల్ విద్యార్థిని అభినందించిన యశీల్ గౌడ్

- జె వై జె ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందజేత

**భువనగిరి క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా :** భువనగిరి పట్టణంలోని విజ్ఞాన్ హై స్కూల్ చెందిన విద్యార్థినికి ఇటీవల విడుదల అయినా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం. అక్షయను శాలువాతో సత్కరించి 10వేలు ఆర్థిక సహాయం అందజేసిన జై వై.జి ఫౌండేషన్ అధినేత,సామాజికవేత్త,బి ఆర్ఎస్ జిల్లా యువ నాయకులు జడల యశీల్ గౌడ్.జిల్లా స్థాయి మొదటి ర్యాంకు సాధించిన విజ్ఞాన్ పాఠశాల చైర్మన్ పగిడాల జలంధర్ రెడ్డిని అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పై చదువుల కొరకు ఫౌండేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ హై స్కూల్ కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# వడదెబ్బతో ఉపాధి కూలీ మృతి




**మునుగోడు క్రైమ్ మిర్రర్:** వడదెబ్బతో ఉపాధి హామీ కూలి మృతి చెందిన సంఘటన మునుగోడు మండలములో చోటుచేసుకుంది..మునుగోడు మండల పరిధిలోని రావిగూడెం గ్రామానికి గుర్రం యాదయ్య మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో కూలి పనిచేసేందుకు అదే గ్రామంలో సోమవారం వెళ్ళారు..మధ్యాహ్నం సమయములో అస్వస్థతకు గురి కాగ కుటుంబసభ్యులు నల్లగొండ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు..ప్రభుత్వం గుర్రం యాదయ్య కుటుంబాని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఉపాధి పనులను పరిశీలించిన స్పెషల్ అధికారి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న పనులను మండల స్పెషల్ అధికారి ఎం. బాలు మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన చేపల పెంపకం కోసం చేపట్టిన గుంటలను పరిశీలించి కూలీలతో మాట్లాడుతూ వేసవి ఎండల దృష్ట్యా ఉదయం 11గంటల వరకు పనులు జరపాలని,జాబ్ కార్డు ఉన్న వారందరికీ సంవత్సరానికి 100 రోజుల పని దినాలు కల్పించటం జరుగుతుందని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవిశర్మ, క్షేత్ర సహాయకుడు గుండాల లింగయ్య, పంచాయతీ సిబ్బంది శంబయ్య పాల్గొన్నారు.

# పారిశుద్ధ ట్రాక్టర్ కిందపడి చిన్నారి మృతి



**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. అప్పటివరకు ఆడుకుంటున్న చిన్నారి పాలిట పారిశుద్ధ్య ట్రాక్టర్ శాపమై చిదిమే సింది. ఈ హృదయ విదారక ఘటన మహాదేవ్ పూర్ మండలం పెద్దంపేట గ్రామంలో జరిగింది. అదే గ్రామానికి చెందిన జనగాం శ్రావణ్ కుమారుడు పారిశుద్ధ ట్రాక్టర్ వెనక టైర్ కింద పడి మృత్యువాత పడ్డాడు... స్థానికుల కథనం ప్రకారం మంగళవారం ఉదయం ఆరుబయట క్రీడల్లో నిమజ్ఞామై ఆడుకుంటున్న బాలుడిని (2) పారిశుద్ధ ట్రాక్టర్ ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయం అయింది దీంతో బాలుడిని మహాదేవ్ పూర్ సామాజిక హాస్పిటల్ కు తరలించారు కానీ ఫలితం లేకుండా పోయింది. బాలుడి మృతితో గ్రామంలో విద్యార్థి విషాద ఛాయలు అల్లుకున్నాయి.

# నాగర్ కర్నూల్ జిల్లాలో 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్

(మొదటి పేజీ తరువాయి)

11 కేజీబీవీల్లో ఇంటర్ తరగతులు కొనసాగగా.. ఈ విద్యా సంవత్సరం నుంచి 9 కేజీబీవీలనూ అప్‌గ్రేడ్ చేసి ఇంటర్ తరగతులను రానున్న విద్యా సంవత్సరం నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం తరగతులను ప్రారంభించనున్నారు. జిల్లాలోని 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుకుంటుండగా వారికి ప్రభుత్వం అన్ని రకాల వసతి సౌకర్యాలను కల్పిస్తూ నాణ్యమైన విద్య ను అందిస్తున్నది. బాలికలకు భద్రతతో పాటు మంచి విద్య అందుతుండడంతో కేజీబీవీలలో తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారు.

**నాగర్ కర్నూల్ జిల్లాలో...**

జిల్లాలోని నాగర్ కర్నూల్, తిమ్మాజీపేట, బిజినపల్లి, తాడూరు, తెలకపల్లి, పెద్ద కొత్తపల్లి, కొల్లపూర్, పెంట్లవెల్లి, కోడేర్, కల్వకుర్తి, వెల్దండ, ఊరుకొండ, చారకొండ, వంగూర్, ఉప్పునుంతల, అచ్చంపేట, బల్మూర్, లింగాల, అమ్రాబాద్, పదరా మండలాల్లో కేజీబీవీలు ఉన్నాయి. జిల్లాలో ప్రస్తుతమున్న 20 కేజీబీవీల్లో 5,740 మంది బాలికలు చదువుకుంటున్నారు. కేజీబీవీలలో నాణ్యమైన విద్య బాలికా విద్యను ప్రోత్సహించడానికి ప్రభుత్వం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేసింది.

**వీటిలో ఆరో తరగతి నుంచి విద్యార్థినులను చేర్చుకుంటారు.**

ఒక్కో కేజీబీవీలో 10వ తరగతి వరకైతే 200 మందికి, ఇంటర్ వరకైతే 360 మందికి ప్రవేశాలు కల్పిస్తారు. అన్ని పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఉచిత విద్యతో పాటు బాలికలకు ఏడాదిలో రెండు జతల యూనిఫాం, పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, బెడ్‌షీట్లు, దుప్పట్లు, కాస్మోటిక్స్ చార్జీలను తదితర వాటిని ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతిరోజూ బాలికలకు నాణ్యమైన పోషకాహారాన్ని అందిస్తున్నారు.

**వారానికి నాలుగు సార్లు గుడ్లు,**

ఒక మాసంలో రెండు రోజులు మటన్, నాలుగు సార్లు చికెన్ అందిస్తున్నారు. పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేసి విద్యార్థినులకు మినరల్ వాటర్‌ను సరఫరా చేస్తున్నారు. చలికాలంలో స్నానాలు చేయడానికి వేడినీళ్లు అందించాలన్న ఉద్దేశంతో ప్రతి పాఠశాలలో వాటర్ హీటర్లను ఏర్పాటు చేశారు. బాలికలకు విద్యతో పాటు చేతి వృత్తులలో కూడా ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్నారు.

**11 ఇంటర్ కేజీబీవీలలో ఇంటర్ తరగతులు**

ఇప్పటివరకు జిల్లాలోని 11 కేజీబీవీలలో ఇంటర్ తరగతులను కొనసాగిస్తున్నారు. నాగర్ కర్నూల్ ఎంపీసీ/ బైపిసి, బిజినపల్లి సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు, తెల్కపల్లి సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు, కల్వకుర్తి సీఈసీ/ ఎం పి హెచ్ డబ్ల్యు, బల్మూర్ సీఈసీ/ ఎంపిహెచ్డబ్ల్యు, లింగాల ఎంపీసీ/ బైపిసి, కొల్లాపూర్ ఎంపీసీ /బైపిసి, వెల్దండ ఎంపీసీ /బైపిసి, చారకొండ ఎంపీసీ/ బైపీసీ, పెంట్లవెల్లి ఎంపీసీ/ బైపిసి రాయాల్ గండి అమ్రాబాద్ ఎంపీసీ/ బైపీసీ మండలాల్లోని కేజీబీవీలు ఇంటర్ వరకు ఉండగా రానున్న నూతన విద్యా సంవత్సరం నుంచి అచ్చంపేట ఎం పి హెచ్ డబ్ల్యు/ఆర్టిఫిషియల్ ఇంటలిజెంట్స్, కోడేరు కంప్యూటర్ సైన్స్/ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పదరా సీఈసీ/ అకౌంటింగ్, పెద్దకొత్తపల్లి కంప్యూటర్ సైన్స్/ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్స్/ఎం పి హెచ్ డబ్ల్యు, తాడూరు సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, తిమ్మాజీపేట సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, ఉప్పునుంతల సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యు, ఊరుకొండ ఎం పి హెచ్ డబ్ల్యు/ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వంగూరు సీఈసీ/ ఎంపీహెచ్డబ్ల్యూ, మండలాల్లోని 9 కేజీబీవీలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేసిన కేజీబీవీలో 2025-26 నూతన విద్యా సంవత్సరం నుంచి మొదటి సంవత్సరం ఇంటర్ తరగతులను ప్రారంభించనున్నారు. 7 కేజీబీవీలలో ఎంపీసీ, బైపీసీ కోర్సులు ఉండగా కొన్నిచోట్ల సీఈసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. నాలుగు కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను సైతం నిర్వహించనున్నారు. పదర కేజీబీవీలో అకౌంటింగ్ విద్యా తరగతులను నిర్వహించనున్నారు.



నల్లమల్ల ప్రాంతంలోని బాలికలు అకౌంటింగ్ విద్యలో కొనసాగుతే చార్టెడ్ అకౌంట్, బ్యాంకింగ్ రంగంలో రాణించేందుకు మరిన్ని అవకాశాలు మెరుగుపడతాయి. కేజీబీవీలలో బాలికలకు మంచి విద్యతో పాటు భద్రత కూడా ఉంటుండడంతో తల్లిదండ్రులు వీటిలో చేర్పించడానికి ఉత్సాహం చూపిస్తున్నారు.

**బాలికలు ఆత్మస్థైర్యంతో రాణించేలా శిక్షణా తరగతులు**

కేజీబీవీల్లో విద్యార్థినులకు చదువుతోపాటు భోజనం, ఇతర వసతి సౌకర్యాలను సమకూరుస్తున్నాం. ఇంటర్ పూర్తికాగానే విద్యార్థినులు ఎంసెట్, నీట్, టిటిసి, డిఎడ్, లా సెట్ పరీక్షలు రాసేలా ప్రోత్సహిస్తూ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాం. వృత్తి విద్య కోర్సులతోపాటు కుట్లు, అల్లికలు, కరాటే వంటి వాటిల్లో శిక్షణ ఇవ్వడంతోపాటు భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను సులభంగా ఎదుర్కొనేలా వారిని పలు కార్యక్రమాల ద్వారా తీర్చిదిద్దుతున్నాం. నూతనంగా ఇంటర్ వరకు అప్ గ్రేడ్ అయిన కేజీబీవీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తరగతులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.

**జిల్లా కేజీబీవీల పర్యవేక్షణ అధికారిని ఇటికెల శోభారాణి**



కేజీబీవీలకు ఆదరణ పెరిగింది పేదరికంతో అర్ధాంతరంగా బడులకు దూరమైన వారు, తల్లిదండ్రులు కోల్పోయిన బాలికలకు ఉచిత విద్యాభ్యాసం కోసం ఏర్పాటు చేసిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాలు (కేజీబీవీ) బాలికకు బాసటగా నిలుస్తున్నాయి. విద్యతోపాటు భోజనం, వసతి సౌకర్యాలను సమకూరుస్తుండటంతో గ్రామీణ ప్రాంత బాలికలు వాటిపై మొగ్గు చూపుతున్నారు. 2005లో ఏర్పాటు చేసిన వాటికి మొదట్లో ఆదరణ తక్కువే ఉన్నా.. ఇప్పుడు ప్రవేశాలకు పోటీ నెలకొంది. 6-10వ తరగతి వరకు మొదట్లో వాటిల్లో బోధించగా, 2018లో పలు కేజీబీవీల్లో ఇంటర్ విద్య ప్రవేశపెట్టారు. కొన్నింటికే పరిమితమైన ఇంటర్ విద్యను మిగిలిన అన్నింట్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా ఇంటర్ తరగతులకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

**నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్**



## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**పిట్లం క్రైమ్ మిర్రర్:** తేదీ 5/5/2025 సోమవారం సాయంత్రం 7:30 గంటల సమయంలో మానూర్ గ్రామానికి చెందిన సౌదర్పల్లి యాదగిరి సన్నాఫ్ సాయిలు, వయస్సు(34) సంవత్సరాలు. కులం కురుమ వృత్తి వ్యవసాయం.తన యొక్క బైక్ పై అంకోల్ తాండా నుంచి తన స్వగ్రామానికి వెళ్తుండగా మార్గ మధ్యలో పిట్లం మండలం రాంపూర్(కలన్) గ్రామ శివారులో తన బండిని అతివేగంగా ఆజాగ్రత్తగా నడిపి బండరాయిని ఎక్కించగా బైక్ అదుపుతప్పి యాదగిరి రోడ్డు మీద పడి గాయాలు అయి మరణించడం జరిగిందని పిట్లం ఎస్ఐ రాజు తెలిపారు.యాదగిరి తల్లి అయిన సౌదర్పల్లి విట్టవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా అనురాధ



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన ఆవుల అనురాధ నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల జరిగిన న్యాయవాద సొసైటీ ఎన్నికల్లో డైరెక్టర్ పదవికి పోటీ చేసి ఘన విజయం సాధించారు. సోమవారం బీసీ సంక్షేమ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ గా విజయం సాధించినందుకు ఆమెను తన క్యాంప్ కార్యాలయంలో సత్కరించి అభినందనలు తెలియజేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా అధ్యక్షులు దుర్గ ప్రసాద్ లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్ కు, కృతజ్ఞతలు తెలియజేశారు.

### ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకుడు జిల్లా రాంప్రసాద్ కు డాక్టరేట్



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్):** ఖమ్మం ఎస్ ఆర్ అండ్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అధ్యాపకులు ఖమ్మం నగర వాసి జిల్లా రాంప్రసాద్ కు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఇంపాక్ట్ ఆఫ్ మైక్రో ఫైనాన్స్ ఇంటర్వెన్షన్ ఆన్ సోషియో ఎకనామిక్ కండీషన్స్ఆఫ్ బెనిఫిసియరీస్–ఏ స్టడీ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ట్ తెలంగాణ స్టేట్ అనే అంశంపై ఓయు కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి సంధ్యారాణి పర్యవేక్షణలో పరిశోధనా సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా కామర్స్ విభాగాధిపతి డా.సర్వేశ్వరరావు వైస్ ప్రిన్సిపాల్స్ ఏఎల్ఎన్ శాస్త్రి,డా.బానోత్ రెడ్డి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.ఏఆర్ సత్యవతి ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డా.ఎం సునంద వివిధ విభాగాల అధ్యాపకులు డా.రాంప్రసాద్ కు అభినందనలు తెలిపారు.

# రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ధైర్యంగా ప్రజల ముందుంచిన ముఖ్యమంత్రి అభినందనీయుడు

- రేవంత్ రెడ్డి మాటలలో ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలి
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం




**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదనని వాస్తవ పరిస్థితిని ఉద్యోగ సంఘాలు, తెలంగాణ ప్రజలు గ్రహించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిదులు డా. సత్యం శ్రీరంగం, బెల్లయ్య నాయక్ (గిరిజన కార్పొరేషన్ చైర్మన్) హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బిఆర్ఎస్ కొత్త కుట్రలు, అప్పుడు విద్యార్థులను రెచ్చగొట్టారు, తరువాత రైతులను రెచ్చగొట్టారు, పనిచేయకుండా ఐఏఎస్ లను రెచ్చగొట్టారు, కొత్తగా ఇప్పుడు ఆర్టీసీ కార్మికులను, ఉద్యోగ సంఘాలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద యుద్ధం ప్రకటించేలా పావులు కదుపుతున్నారు. ఒకవైపు ఆర్టీసీ స్ట్రైక్ చేయడానికి ప్రభుత్వానికి నోటీస్ లు ఇచ్చారు. అదే సమయంలో ఉద్యోగ సంఘాలు తాము స్ట్రైక్ కు వెళతాం అని ప్రభుత్వానికి అల్టిమేటం ఇచ్చారు. ఈరోజు వాళ్ళతో చర్చలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతం ప్రభుత్యం ఆర్థిక సంక్షోభంలో ఉంది. వచ్చే ఆదాయం జీతాలకు పథకాలకు సరిపోవడం లేదు బయట అప్పు పుట్టడం లేదు. వాస్తవాలు లెక్కలు, ఆదాయం ముందు పెట్టీ మీరే నిర్ణయించండి. నేను ఏ పథకం ఆపాలి..మీరే చెప్పండి..మీరు ఉద్యమం చేయాలి అనుకొంటే అది ప్రజలమీదనే అని తేల్చి చెప్పాడు. గతం లో కెసిఆర్ ప్రభుత్వంలో మాట్లాడే దైర్యం ఎన్నడు ఉద్యోగసంఘులు చేయలేదు.. కెసిఆర్ చెప్పిన ప్రతిదానికి తల ఊపడం తప్ప మరో ఆప్షన్ ఉండేది కాదు, జీతాలు 15 తారీకు ఇచ్చిన అడిగే ధైర్యం లేదు, ఒక విధంగా చెప్పాలి అంటే ఉద్యోగస్తుల ను కెసిఆర్ గౌరవంగా ఎన్నడు చూడలేదు, ఉద్యోగ సంఘాల నేతల తోకలు కత్తిరించి, వాళ్ళ జుట్టు గుప్పెట్లో పెట్టుకొన్నాడు. ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెచేసి ఎంతో మంది కి నెలల తరబడి జీతాలు లేక మరణిస్తే కూడా కెసిఆర్ పట్టించుకోలేదు. ఆర్టీసీ మేఘ కృష్ణారెడ్డి కి కట్టపెట్టడానికి అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. ఎలక్ట్రిక్ బస్ ల కొనుగోళ్లు జరిగిపోయాయి. ఉద్యోగస్తులు బలవంతం చేసి వాలంటరీ రిటైర్మెంట్ కు బలవంతం చేశారు. ఉద్యోగస్తులకు ఎవరూ ఊహించని జీతాలు వస్తూనే ఉన్నాయి. కానీ ఇంకా అసంతృప్తి ఎందుకు..?ప్రభుత్వం ఉదాసీనం గా ఉండటమే తప్పా..?మీకు జీతాలు కష్టం గా ఉన్నా1వ తారీకు ఇవ్వడం ప్రభుత్వ తప్పా..?వాస్తవాలు తెలుసుకోకుండా మీ పోరాటం ఎవరి మీద చేస్తారు..?అసలు మీరు చేస్తున్న ఉద్యోగానికి మీరూ న్యాయం చేస్తున్నారేమో గుండె మీద చేయు వేసుకొని చెప్పండి అని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటే ఏంటి? వచ్చే వాడు చూసుకుంటాడు? వచ్చే వాడు అనుభవిస్తాడు అని బాధ్యత లేకుండా వ్యవహరించి ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసీఆర్ కంటే ప్రస్తుత పరిస్థితిని ప్రజలకు చెప్పి సహకరించమని కోరడం మంచి పరిణామం అని అన్నారు. మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ కార్మికులతో చర్చలు చేసినప్పుడు వాస్తవాలు బయట పడ్డాయి..గత ప్రభుత్వంలో సమ్మె చేస్తే ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు, ఆ ప్రభుత్వం ఎన్ని బాధలు పెట్టింది అన్ని విషయాలు వాళ్ళ దృషి కి తేగా వాస్తవాలు తెలుసుకొని కేటీఆర్ డ్రామాలు అర్థం చేసుకొన్న కార్మికులు సమ్మె విరమించారు. రేవంత్ రెడ్డి ని దూషించిన తీరు..రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులను చివరికి, బావమర్ది..ఇయ్యంకుడు నీ కూడా వదల లేదు. పదేపదే దొంగ అని రేవంత్ రెడ్డి ని అనడం ద్వారా తాను సంతోష పడుతూ పిచ్చి జోక్స్ తో ప్రక్క వారిని నవ్విస్తూ తన స్థాయి దిగజార్చుకొని ఒక జోకర్ హావభావాలు లతో రేవంత్ రెడ్డి సీఎం పదవికి పనికిరాడు అని చెప్పే ప్రయత్నం చేశాడు. డిల్లీ కి 42 సార్లు వెళ్ళడం తోనే ఖజానా ఖాళీ అయ్యిందని చెప్పడం పెద్ద జోక్, కెసిఆర్ ఫాం హౌస్ లో పడుకొని పాలన చేస్తే పోలీస్ సచివాలయ సిబ్బంది ప్రతి రోజు ఫాం హౌజ్ కు వెళ్ళడం..కెసిఆర్ కోసం కిలోమీటర్ ల కొద్ది పోలీస్ సెక్యూరిటీ కి ఎన్ని వందల కోట్లు ఖర్చు చేశాడో కేటీర్ కు తెలియకపోవడం విచిత్రం. కెసిఆర్ పనికి మాలిన పాలనకు జనం చీకొడితే అధికారం దూరమవుతే ఇంకా సిగ్గులేకుండా మీడియా ముందు తప్పుడు లెక్కలు తప్పుడు మాటలతో రేవంత్ రెడ్డి వారిమీద బురద చల్లడం తో ప్రజలు చీదరించుకొన్నారు. కేటీఆర్ చేసిన తప్పుడు ఆరోపణల కు వెంటనే బుద్ధి చెప్పాలన్నారు.

# అన్యాయం జరిగిన కార్మికులకు అండగా నిలుస్తా

- బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కుత్బుల్లాపూర్, మే 06 (క్రైమ్ మిర్రర్) :** ఏ కార్మికునికి అన్యాయం జరిగిన వారికి అండగా నిలుస్తానని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి సింగ్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని"ఎస్ వి ఎస్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ జీడిమెట్ల ఇండస్ట్రీ ఏరియా షాపూర్ నగర్" కంపెనీ లో నరేష్ అనే కార్మికుడు కంపెనీలో గత కొన్ని సంవత్సరల నుంచి కంపెనీలో పనిచేస్తున్నాడు. కంపెనీ యజమాన్యం నరేష్ అనే కార్మికునికి గత మార్చి నెల మొత్తం వేతనం, ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతుండడంతో విధులకు వెళ్లడం లేదు. మార్చ్ నెల, ఏప్రిల్ 15 రోజుల వేతనం ఇవ్వాల్సి ఉండగా పలుమార్లు కంపెనీ మేనేజ్ మెంట్ ను అడిగిన నిర్లక్ష్యం వహిస్తూ పట్టించుకోకపోవడంతో విసుగు చెందిన కార్మికుడు తనకు తెలిసిన తోటి కార్మికుల ద్వారా మనకు ఎవరైతే న్యాయం చేస్తారో అని తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన కంపెనీ వద్దకు బయలుదేరి కంపెనీ మేనేజ్ మెంట్ తో పలుమార్లు చర్చించి కార్మికుడు నరేష్ కు రావాల్సిన మార్చ్ ఒక నెల15 రోజుల నెల వేత్తనం ఇప్పించాడు. కార్మికుడు నరేష్ మాట్లాడుతూ ఈ రోజుల్లో కూడా కార్మికులకు న్యాయం చేయడంలో ముందుండి ఏ ఒక్కరికి అన్యాయం జరిగినా ఊరుకునే ప్రసక్తే లేదని, ప్రతి కార్మికునికి న్యాయం చేస్తున్న రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# సబిత ఇంద్రారెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబులాపురం గనుల కేసులో సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డిని నిర్దోషిగా తేల్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ అభిమానాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షుడు కామేష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవ్యవస్థపై మాకు పూర్తి నమ్మకం ఉందని ఆ నమ్మకమే 12 సంవత్సరాల నిరీక్షణ తర్వాత నేడు కోర్టులో ఈ సానుకూలమైన తీర్పుకు దారితీసిందని, చీమకైనా హాని చేయని మనస్తత్వం కలిగిన సబితా ఇంద్రారెడ్డికి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపేష్ గౌడ్ శీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సిద్దాల బీరప్ప, అనిల్ యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, సుర్వి లత, మదారి రమేష్, గోపి యాదవ్, లక్ష్మణ్, సిద్దాల అంజయ్య, వెంకట్ రెడ్డి, సహదేవ్, అవినాష్ మాచర్ల, శేఖర్ గౌడ్, రజాక్, జగాల్ రెడ్డి, వెంకటేష్, రామకృష్ణ, యాదగిరి, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# వివేకానంద నగర్ డివిజన్ సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన కార్పొరేటర్ రోజా దేవి రంగారావు

**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని కమల ప్రసన్న నగర్ కాలనీలో జిహెచ్ఎంసి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అండ్ సీవరేజ్ బోర్డు అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు మాట్లాడుతూ కమల ప్రసన్న నగర్ రోడ్ నెంబర్ 12, 13 లలో సివరేజ్ లైన్ లో చిన్నవిగా ఉండడం తరచుగా వారానికి ఒకసారి మురుగునీరు రోడ్డుపైకి రావడం మాన్యువల్స్ క్లీన్ చేయడం జరుగుతుందని, కొత్తగా వన్ ఫీట్ లైను వేయవలసి ఉన్నది కావున మంజూరు చేయించి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూస్తామని అన్నారు. అలాగే సిమెంట్ రోడ్డు మంజూరు చేయడం జరిగిందని కాంట్రాక్టర్ తో మాట్లాడి వీలైనంత తొందరగా ప్రజలకు ఇబ్బంది లేకుండా వేయించాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ %డ% ఎస్ బి మేనేజర్ ప్రియాంక జిహెచ్ఎంసి నిఖిల్, కాలనీ అధ్యక్షులు శేఖర్, రాఘవులు, ఆంజనేయులు, రాజు, శ్రీశైలం గౌడ్, రాము, తిరుపతి, బండప్ప తదితరులు పాల్గొన్నారు.



# శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృద్దే నా ధ్యేయం

- **రూ.2 కోట్ల 48 లక్షల 70 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన**
- **పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నానని పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్, మొగులమ్మ బస్తీ, పీజేఆర్ నగర్, దత్తాత్రేయ నగర్, శంషిగుడా ఇంద్రహిల్స్, హెచ్ఎంటి శాతవాహన నగర్, జయ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 48 లక్షల 70 వేల రూపాయల అంచనావ్యయం తో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం, కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం 2 కోట్ల 48 లక్షల 70 వేల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని, సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, కాలనీ వాసులకు ఉపశమనం లభించింది అని, మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకం లో శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని, అన్నివేళలో ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, ఆల్విన్ కాలనీ డివిజన్, శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పునరుద్ఘాటించారు.

## నేడు ఎమ్మెల్యే మందుల సామేలు పర్యటన



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నేడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ పర్యటన ఉంటుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో చెక్ డ్యామ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీలు ఎంపీపీలు ఎంపీటీసీలు సర్పంచులు జిల్లా నాయకులు మండల నాయకులు అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## పునీత్ ను అభినందించిన కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కోఆర్డినేటర్ జిట్టా సునీల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ఇటీవల జేబీఎం చిల్డ్రన్స్ క్యాంప్-2025" తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జరిగిన పిల్లల ఎన్నికలలో వైస్ ప్రెసిడెంట్ గా కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి గెలుపొందిన పునీత్ ను కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ అభినందించారు. ఈ సందర్భంగా జవహర్ బాల్ మంచ్ ఆధ్వర్యంలో పిల్లలకు రాజ్యాంగం లక్ష్యాలు, ఆశయాలు-స్ఫూర్తి మీద అవగాహన కల్పిస్తూ అలాగే ఎప్పటికప్పుడు 'తిత్లి యూనిట్లను' ఏర్పాటు చేస్తూ పిల్లల లక్ష్యాలను సరదాగా, ఆహ్లాదకరంగా చేరుకోవడంలో సహాయపడుతూ ఉంటుందని, అలాగే ఈ కార్యక్రమంలో తితిలి యూనిట్ పిల్లలు రమేష్ ను కలిశారు. ఈ కార్యక్రమంలో సునీల్ కుమార్ యాదవ్ పిల్లలను బాగా ప్రోత్సహిస్తూ, వారికి మార్గ నిర్దేశం చేస్తూ, మంచి అలవాట్లను అలవాటు చేసుకుని భవిష్యత్తులో పిల్లలు తమ లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన ముందుకు సాగుతున్నారు.

## ఘనంగా కొలన్ హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు

- **శుభాకాంక్షలు తెలిపిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**




**కుత్బుల్లాపూర్, మే 06 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ, ప్రజానాయకుడు, పేద ప్రజల మాస్ లీడర్, కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడ్డుకలు అంగరంగ వైభవంగ్గా జరిగాయి. ఎన్ఎస్ యుఐ రాష్ట్ర నాయకులు గొల్ల జాన్ ఆయను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ మనసున్న మహరాజు బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, మచ్చలేని చంద్రుడు, యెల్లప్పుడూ ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ సైనికులు, మ్రుదుస్వభావి, ఆప్యాయంగా ఆదరించే మంచి మనీషి, భగవంతుడు మీకు మంచి ఆయురారోగ్యాలతో పాటు మీ అద్భుతమైన, స్ఫూర్తివంతమైన నాయకత్వాన్ని దీవించాలని ప్రార్థిస్తూ ఆ పరమేశ్వరుడు మీకు సకల సౌభాఘ్యాలను, ఆయురారోగ్యాలను ఇవ్వాలని మనసారా కోరుకుంటున్నారు.

# రోహింగ్యాలను కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే పెంచి పోషిస్తున్నాయి

**హిందువుల కావాలో రోహింగ్యాలు కావాలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు ప్రజలకు చెప్పాలి - శ్రీరాములు అందెల**

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో అక్రమంగా నివాసముంటున్న రోహింగ్యాల స్థావరాల వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు చేరుకొని రోహింగ్యాల బస్తీలలో పర్యటించి వారికి ఉన్న శరణార్థి గుర్తింపు కార్డులను పరిశీలించే క్రమంలో రోహింగ్యాల వద్ద ప్రభుత్వ అధికార ఆధార్ కార్డులు, ఓటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్సులు, మొబైల్ ఫోన్లు సిమ్ కార్డులు వాహనాలు కలిగి ఉండడం బయట పడ్డాయి. ఈ సందర్భంగా శ్రీరాములు వారిని ప్రశ్నించగా వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం కాగా వారు తాము 20 వేల మందికి పైగా ఉన్నామని అందరి వద్ద కూడా ఉన్నాయని సమాధానం ఇచ్చారు ఈ నేపథ్యంలో శ్రీరాములు బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం శ్రీరాములు మాట్లాడుతూ ప్రభుత్వం మరియు పోలీస్ వైఫల్యాల కారణాలవల్లే రోహింగ్యాలకు ప్రభుత్వ గుర్తింపు కార్డులు వస్తున్నాయని అక్రమంగా వాహనాలు పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు యుద్ధ సమయంలో వీరంతా పాకిస్తాన్ కి సపోర్ట్ చేస్తే మన రక్షణ విషయంలో భరోసా లేనట్లే అని, పాతబస్తీల్లో చేసే ఊరేగింపులో వీరంతా స్థానిక ముస్లిం గుంపుతో కలిసి పాలస్తీనా జెండాలు, రోహింగ్యాల జెండాలు కూడా ఎగరవేస్తున్నారని, రోహింగ్యాల పేరుతో ఫుట్ బాల్ కూడా ఆడుతున్నట్లు సమాచారం ఉందన్నారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్తాన్ నుంచి కాకుండా మీరు లాంటి అంతర్గత శత్రువుల నుంచి కూడా మనకు ముప్పు ఉందని తెలిపారు. మన దేశం ధర్మ సత్రం కాదని మన ప్రాణాలు తీయాలనుకునే ఇలాంటి రాక్షసులకు భాగ్యనగరం అడ్డాగా మారడం విచారకరమని



ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరిని పంపించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఇంట్లో 30 నుండి 40 మందికి పైగా నివాసం ఉంటున్నారని, రోహింగ్యాలు నివాసం ఉంటున్న అన్ని స్థావరాలకు అక్రమంగా కరెంటు కనెక్షన్ తీసుకోవడం, నల్ల కనెక్షన్ తీసుకోవడం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మనం పన్నులు కడితే రోహింగ్యాలకు, బంగ్లాదేశీయులకు ఫ్రీ రైస్ ఇతర పథకాలు అందిస్తున్నారు, కరెంటు బిల్లులు కట్టరు, ఇంటి పన్నులు కట్టరు, నల్ల బిల్లు కట్టరు ఇది ఎంతవరకు సమంజసం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. హిందువులంతా మేలుకోవాలని అందుకే భారతదేశానికి సిఏఏ, ఎన్ఆర్సిలను అమలు చేసి అక్రమ రోహింగ్యాలు, బంగ్లాదేశీయులను దేశం నుంచి పంపివేయాలని అందుకు హిందూ బంధువులంతా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, వివిధ మోర్చా ల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మిగులు బడ్జెట్ లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ ప్రభుత్వం

**కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించడంలో విఫలం**

**ఆర్థిక వ్యవస్థను అంచన వేసుకుంటూ ముందుకు సాగే వారే నిజమైన రాజకీయ నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి**


**కూకట్ పల్లి, మే 06 (క్రైమ్ మిర్రర్) :** గత పది సంవత్సరాలు కాలంలో సాఫ్ట్వేర్ రంగం గానీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, రియల్ ఎస్టేట్ రంగంతో సహా ఏ వ్యవస్థ చూసినా పట్టిందే బంగారంగా పురోగమనంలో ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు గాదె శివ చౌదరి అన్నారు. హైదరాబాదులో ఇంటి పునాదులు తీయకముందే సాఫ్ట్వేర్ ఉద్యోగులు వచ్చి పోటీపడి, కట్టబడి ఎలా ఉన్నా, బిల్డరు అనామకుడైన 10 ఫ్లాట్లు బుక్ చేసుకొని వెళ్ళిపోయేవాళ్లు. ఆరోజు ఆర్థిక వ్యవస్థ దూకుడుగా ఉన్న కారణంగా లోన్లు ఇచ్చేవి. బ్యాంకు లోన్లు ఇవ్వాలి ఇవ్వాలి అనే టార్గెట్లు ఎక్కువగా ఉండేవి. బిల్డింగ్ కి పర్మిషన్ ఉన్నా, లేకున్నా, సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా, ప్రైవేట్ బ్యాంకులు లోన్లు ఇచ్చేవి. గత మూడు సంవత్సరాల నుంచి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలో ఉంది. అమెరికా, చైనా, యూకే, రష్య లాంటి ప్రపంచాన్ని శాసించే ధనిక దేశాలు దివాలా పరిస్థితిలో ఉన్నాయి. పాకిస్తాన్ లాంటి చిన్న దేశాలు అయితే ఆర్థిక వ్యవస్థలో అడ్రస్ లేవు. ఉద్యోగులు స్థాయికి మించి అప్పులు చేసి, విలువ లెక్కించకుండా ఖర్చులు పెట్టి ఇవాళ ఇబ్బందుల్లో పడుతున్నారు. మరోవైపు ఫార్మా పరిస్థితి బాగోలేదు. ఆర్థిక వ్యవస్థ తిరుగమనం వలన ఉన్న కంపెనీల ప్రాజెక్టులన్నీరద్దు చేసుకుంటున్నారు. ప్రైవేటు



వ్యవస్థలలో శాలరీలలో ఇంక్రిమెంట్లు లేక, కొత్త జాబులు లేక, ఉన్న జాబులు తీసివేస్తున్నారు. పెట్టుబడి పెట్టేవారు లేక రియల్ ఎస్టేట్ రంగం కూడా తిరోగమనంలో ఉంది. అలాగే బ్యాంకులు దివాలా పరిస్థితిలో ఉన్నాయి. బ్యాంకులు వారి వాస్తవ పరిస్థితి ఎవరికి చెప్పుకోలేక, సిబిల్ స్కోర్ ఉన్న అప్పులు అడిగిన వారికి సహకరించలేక సవా లక్ష కారణాలతో వెనక్కి పంపిస్తున్నారు.

**తెలంగాణ పరిస్థితి సిబిల్ స్కోర్ బాగున్నా బ్యాంకులు అప్పులు ఇచ్చే పరిస్థితిలో లేవు**

తెలంగాణకు గత ప్రభుత్వం చేసిన గుదిబండ లాంటి అప్పులు కూడా ఒక కారణంగా బ్యాంకులు చూపిస్తున్నాయి. గత పది సంవత్సరాల్లో చేసిన తెలంగాణ లో అప్పులు పూర్తిగా సంక్షేమ పథకాలకే ఖర్చు పెట్టారు కాని ఆర్థికంగా రెవిన్యూ జనరేట్ అయ్యే విధంగా ఒక రూపాయి కూడా ఖర్చు పెట్టకపోవడం ఇవాళ తెలంగాణకు తలనొప్పిగా మారింది. గత అప్పు నుంచి ఒక్క రూపాయి కూడా రెవిన్యూ జనరేట్ అవ్వడం లేదు. తెలంగాణకి గత మూడు సంవత్సరాల నుంచి కేంద్రం బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం కూడా మరో అనుమానానికి బ్యాంకులకు అవకాశం అయింది. మరో కారణం ఆర్థిక వ్యవస్థను అంచనా వేసే బ్యాంకులు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ఉన్నప్పుడు లోన్లు మంజూరు చేయవు. ఇది జగమెరిగిన సత్యం. డబ్బు ఉన్నప్పుడు లాగా డబ్బు లేనప్పుడు ఉండకూడదు. ఆర్థిక వ్యవస్థ పరిస్థితి అర్థం చేసుకుంటూ ముందుకు సాగేవాడే నిజమైన ఆర్థిక బలవంతుడని గాదె శివ చౌదరి అన్నారు.



# బీరప్ప మల్లికార్జున నూతన ఆలయ నిర్మాణానికి లక్ష విరాళం

**ప్రతి ఒక్కరూ దైవభక్తి దేశభక్తి పెంపొందించుకోవాలి**

**కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీది వెంకటేశం**

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్ పల్లి మండలం కొండకల్ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ మల్లికార్జున బీరప్ప దేవాలయానికి మండల సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేశం లక్ష రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భంగా కురుమ సంఘం అధ్యక్షులు గడ్డమీది వెంకటేశం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవభక్తి దేశభక్తి పెంపొందించుకోవాలని తద్వారా సమాజం సుభిక్షంగా ఉంటుందని ఆయన తెలిపారు . ఆ మల్లికార్జున స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజల పైన ఉండాలని కోరుకుంటున్నాను. గుడి నిర్మాణంలో నేను భాగస్వామ్యం కావడంతో నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు . ఈ కార్యక్రమంలో మహిపాల్ , మాజీ సర్పంచ్, వీరయ్య, లక్ష్మణ్, గణేష్, శ్రీకాంత్, కొండకల్, కురుమ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కొలను హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

**కుత్బుల్లాపూర్, మే 06 (క్రైమ్ మిర్రర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి శాలువతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ యాదవ్,సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ నాయకులు సతీశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## కడిగిన ముత్యంలా బయటికి వచ్చిన సబితా ఇంద్రారెడ్డి : రామిడి రామిరెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఓబులాపురం మైనింగ్ అక్రమ తవ్వకాల కేసులో సిబిఐ కోర్టు సబిత ఇంద్రరెడ్డి ని నిర్దోషిగా తేల్చడంతో కడిగిన ముత్యంలా సబితా ఇంద్ర రెడ్డి బయటకు వచ్చారని తెలిపిన బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి. సబితా ఇంద్రారెడ్డి ని సిబిఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించిన సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తూ బడంగ్పేట్ లో బిఆర్ఎస్ నాయకులు బాణాసంచాలు పేలుస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామిడి రామిరెడ్డి మాట్లాడుతూ సబితా ఇంద్రారెడ్డి కుటుంబం మొదటి నుండి కూడా అవినీతితో సంబంధం లేకుండా రాజకీయ జీవితం ప్రారంభించారని కేవలం రాజకీయ కక్షతోనే సబిత ఇంద్ర రెడ్డి పై అక్రమ కేసులు బనాయిస్తే సిబిఐ కోర్టు నిర్దోషిగా తేల్చారని, గతంలో ఈ ప్రాంత నాయకులు సబిత ఇంద్ర రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## ఇంటర్నేషనల్ బేస్ బాల్ టోర్నమెంట్ కు ఎంపికయిన పేదింటి క్రీడాకారుడు శివకుమార్


పేదింటి క్రీడాకారునికి ప్రోత్సాహం అందించిన నాయకులు

**మునుగోడు 06 (క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండల పరిధిలోని పలివెల గ్రామానికి చెందిన పేదింటి క్రీడాకారుడు గుత్తి శివకుమార్ తండ్రి సత్తయ్య ఇంటర్నేషనల్ బేస్ బాల్ టోర్నమెంట్ కు తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికయ్యారు. ఆటకి పేదరికం అడ్డుపడుతుందని తెలుసుకున్న పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మెగారెడ్డి 50 వేల రూపాయలు, డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి 20వేల రూపాయలు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పట్టికోటి శేఖర్ 50వేల రూపాయలు, పేదింటి క్రీడాకారునికి ఆర్థిక సాయం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి నల్గొండ జిల్లా మునుగోడు మండలం నుండి బేస్బాల్ కు క్రీడకు ఎంపిక కావడం గర్వకారణం అన్నారు..




# పెట్టుబడి గుట్టు విప్పిన ప్రపంచ జ్ఞాని కారల్ మార్క్సబాబు..!

**సంస్థాన్ నారాయణపూర్, మే 06(క్రైమ్ మిర్రర్):** కారల్ మార్క్స ఆధునిక ప్రపంచ తత్వవేత్త , ఆర్థిక వేత్త , చరిత్ర కారుడు.శ్రమ దోపిడీ గురించి ప్రపంచానికి అర్థం చేయించిన గొప్ప ఉపాధ్యాయుడు.మానవ సమాజ పరిణామ క్రమాన్ని అంటే మానవ సమాజం మరియు మానవ సమాజ పరిణామ క్రమంలో ఉత్పత్తి శక్తులకు ఉత్పత్తి సంబంధాలకు మధ్య జరిగిన ఘర్షణ వలన మానవ సమాజ దశలను వివరించాడు.మానవ శ్రమ ఈ ప్రకృతిపై చేసిన పోరాటం ద్వారా ఆవిర్భవించిన సమాజ దశలను మార్క్స ఈ విధంగా వివరించాడు.మార్క్స చెప్పిన మొట్టమొదటి సమాజం ఆదిమ సమాజం ఆ తరువాత బానిస సమాజం దాని తరువాత భూసామ్య సమాజం దాని తరువాత పెట్టుబడిదారీ సమాజం ఈ పెట్టుబడిదారీ సమాజంలోని పాలకుల అణిచివేత మూలంగా సోషలిస్ట్ వ్యవస్థ ఏర్పడుతుంది ఆ తర్వాత అంతిమంగా కమ్యూనిస్టు రాజ్యం ఆవిర్భవిస్తుందని తన జ్ఞానం ద్వారా ప్రపంచానికి వివరించాడు.మార్క్స వివరించిన మానవ సమాజ దశలలో ఆదిమ సమాజం దశను మినహాయిస్తే బానిస సమాజం నుండి పెట్టుబడిదారీ సమాజం వరకు ఉన్నటు సమాజ దశలన్నింటిలో "శ్రమ దోపిడీ" ఉందని గ్రహించి సమాజానికి వివరించాడు.శ్రమ దోపిడీని గ్రహించి మార్క్స మానవ సమాజ చరిత్ర మొత్తం "వర్గపోరాటం" అని నిర్ధారించారు. వర్గపోరాటాల చరిత్ర అంటే ఉన్నవారికి లేని వారికి మధ్య జరిగిన ఘర్షనే చరిత్ర అని చరిత్రకు ఒక నూతన అర్థాన్ని ఇచ్చాడు.మానవ సమాజ చరిత్ర మొత్తం ఉత్పత్తిలో వచ్చిన మార్పు ద్వారానే అంటే మనవ శ్రమ ప్రకృతిపై చేసిన యుద్ధం ఫలితంగానే సమాజంలో సామాజిక దశలు ఏర్పడ్డాయని తన జ్ఞానం ద్వారా ఈ ప్రపంచానికి చాటి చెప్పాడు.ప్రకృతి ప్రసాదించిన భూమిపై మానవులందరికి సమానమైన హక్కులు ఉండాలని మొట్టమొదటి సారిగా వివరించిన మహా జ్ఞాని కారల్ మార్క్స మాత్రమే.మానవులందరూ సమానంగా లేకపోవడానికి కారణం శ్రమ దోపిడీ అని వివరించాడు.సమాజంలో శ్రమ దోపిడీ ఉండడం వలన భూమిపై మానవులందరికి సమానమైన హక్కులు లేవని వివరించాడు.గత భూస్వామ్య ప్రపంచంలో ఏవిధంగా నైతే భూమిపై యాజమాన్య హక్కులు భూస్వాములకు ఉన్నాయో నేటి ఆధునిక పెట్టుబడిదారీ ప్రపంచంలో పరిశ్రమలపై శ్రమచేసే కార్మికులకు యాజమాన్య హక్కులు లేకుండా పారిశ్రామిక వేత్తలకు మాత్రమే ఉన్నాయి ఈరోజు పారిశ్రామిక వేత్తలందరూ గత సమాజంలో భూమిపై యాజమాన్య హక్కులు కలిగివారు మాత్రమే.ఈ విధమైన శ్రమ దోపిడీ విధానం ఉండటం మూలంగా సమాజంలో ఆర్థిక అసమానతలు ఎర్పాడుతున్నాయి.ఈ ఆర్థిక అసమానతల కారణంగానే సంపద గుట్టలు గుట్టలుగా కొద్ది మంది వ్యక్తుల దగ్గర పోగైంది.శ్రమ దోపిడీ ద్వారా పోగైన డబ్బు ద్వారా నేటి సమాజంలోని ఏ సంస్థలనైనా ఎలాంటి రంగాన్నైనా తమ అధీనంలోకి ఉంచుకోగలిగింది నేటి కార్పొరేట్ వర్గం.గుట్టలు గుట్టలుగా డబ్బు పోగుచేసుకున్న కార్పొరేట్ వర్గం తనకు అనుకూలమైన చట్టాలను తయారు చేసి తనకు అనుకూలమైన ఒక నూతన ప్రపంచాన్నే సృష్టించింది.ఇక నేటి కాలంలో సర్వ అధికారాలు డబ్బులు కలిగిన కార్పొరేట్లవే.సర్వ అధికారాలు డబ్బు సొంతమైన మానవ సమాజంలో డబ్బు ఎలాంటి మానవ విలువను మిగులనివ్వలేదు ఇక అది మనిషికి మనిషికి మధ్య మానవ సంబంధాలు లేకుండా కేవలం డబ్బు సంబంధాలు మాత్రమే మిగిలి మానవ సంబంధాలంటే కేవలం ఆర్థిక సంబంధాలు అనే కొత్త నిర్వచనం చోటుచేసుకున్నాయి.ప్రపంచాన్ని అధ్యయనం చేసిన మార్క్స డబ్బు సృష్టించిన ఆర్థిక మాంద్యం ,డబ్బు సృష్టించిన ఆర్థిక సంక్షోభాలకు తను రచించిన "పెట్టుబడి" పుస్తకం ద్వారా ప్రపంచంలోని సంక్షోభాలకు , ప్రపంచంలో ఆర్థిక మాంద్యాలకు పరిష్కారం చూపించాడు.మొత్తంగా మానవ ప్రపంచం శ్రమ దోపిడీ లేని ఆర్థిక అసమానతలు లేకుండా మనుషులందరూ సమానంగా జీవించే ఒక నూతన మానవ సమాజం గురించి వివరించాడు అదే మార్క్స చెప్పిన సోషలిస్ట్ సమాజం , కమ్యూనిస్టు సమాజం.మరోక ప్రపంచం సాధ్యమే.! మనుషులను తోటి మనుషులను దోపిడీ చేయని ఆ కమ్యూనిస్టు సమాజం మరెంతో దూరంలో లేదు కారల్ మార్క్స కళలు కన్న నూతన సమాజం భారతదేశంలో కూడా ఎర్పడే రోజు వస్తుంది శ్రమ దోపిడీ లేని భారతదేశం ఏర్పడుతుంది.ప్రపంచ సామ్రాజ్యవాదం నశించాలి , సోషలిజం వర్థిల్లాలి. మానవ విలువలను సరుకుల మార్కెట్లు ముంచెస్తున్న తరుణంలో ప్రజల కొరకు ప్రాణమివ్వడం అంటే ప్రమాణం చేసినంత సుతారం కాదు అట్లా ప్రజల కొరకు జీవితాన్ని ధారపోసిన మహానుభావుడు కారల్ మార్క్స కి అతని జన్మదినం సందర్భంగా ఆ మహానుభావున్ని గుర్తుచేసుకుందాం..! కారల్ మార్క్స ఆలోచన విధానం చిరకాల వర్ధిల్లాలి..!





**గుండమల్ల సత్యనారాయణ 8919998619**

# అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**క్రైమ్ మిర్రర్ తుంగతుర్తి:** మండల పరిధిలోని గానుగబండ గ్రామ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం కమిటి సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పోలేపాక పరశు రాములు మాట్లాడుతూ...గ్రామ అభివృద్ధిలో అంబేద్కర్ యువజన సంఘం కృషి ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. అంబేద్కర్ యువజన సంఘం అభివృద్ధికి, అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తామని, అందుకు గ్రామ ప్రజలు, సంఘం సభ్యుల సహకారం అందించాలని కోరారు.సంఘం అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు వ్యవస్థాపక కమిటీకి, ప్రస్తుత అంబేద్కర్ యువజన సంఘం సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులుగా అధ్యక్షులుగా పోలేపాక పరశురాములు, ఉపాధ్యక్షుడిగా పాల్వాయి అంబేద్కర్, ప్రధాన కార్యదర్శిగా పోలేపాక సందీప్, కోశాధికారి పోలేపాక గవాస్కర్, సంయుక్త కార్యదర్శి పోలేపాక అంజి, గౌరవ సలహాదారు పోలేపాక వీరమల్లు, సలహాదారులుగా సతీష్, సుదర్శన్, కమలాకర్, సుదర్శన్, నరేష్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

